# పూదియ

రచన :
శ్రీ బి. వి. డి. ప్రసాదరావు

'పందెం....'

'ఎంతెంత ?'

'నువ్వు గెలిస్తే 10 రూపాయలు ఇస్తాను. నేను గెలిస్తే కేవలం 5 రూపాయలు ఇవ్వు.'

'సరే.'

'సరే.'

రత్నకుమార్‌తో పందెం కట్టేను, మా కాలేజీ బ్యూటీ ప్లస్-మా క్లాస్‌మేట్ పూదియప్రక్క కూచుంటానని.

సాక్షులుగా గోపి, విజయ్ ముందుకు వచ్చారు.

ముందుగా ప్లాన్ వేసుకున్నాను. తెలుగుక్లాస్ అయిపోగానే పూదియ ప్రక్కన కూచోవాలని నిశ్చయించుకున్నాను.

—క్లాస్‌లోంచి తెలుగు లెక్చరర్ వెళ్ళిపోయారు.

తర్వాత క్లాస్ కెమిస్ట్రీ....లెక్చరర్ లీవ్‌లో వున్నారు.

క్లాస్ బయటకు వచ్చాను.

నావెనుకే వచ్చారు రత్నకుమార్, ఇద్దరు సాక్షులు.

'ఏమ్రా! ధైర్యం చాలడంలేదా?' .... రత్నకుమార్ మాటలతో రెచ్చకొడుతున్నాడు.

'పిచ్చిప్రశ్న?'....వాడిమాటలను కొట్టిపారేశాను. కాని, నాలో ఎందుకో కాస్తా భయం చోటుచేసుకుంది.

క్లాస్‌లోకి చూశాను.

క్లాసంతా పల్చగావుంది. స్టూడెంట్స్ లేక ?

స్టూడెంట్స్ కొంతమంది క్యాంటీన్‌కు వెళ్తున్నారు.... కొంతమంది వరండాలోకి వస్తున్నారు.

పూదియమాత్రం క్లాస్‌లోనే వుంది.

ఏదో పుస్తకం పేజీలు తిరగవేస్తోంది,

'వెళ్తున్నా....కూచుంటా....' అని చెప్పాను, రత్నకుమార్‌తో.

'ఏమిటీ?....ఇప్పుడా!....ఆ పప్పులేం వుడకవ్. క్లాస్ నిండుగావున్నప్పుడు కూచోవాలి.' రత్నకుమార్ విసురుగా చెప్పాడు.

గుండె గతుక్కుమంది.

'ఏం చేతకాదా, అలా చెయ్యడానికి?' ఆదోలా నవ్వేడు రత్నకుమార్.

వాడినవ్వు బాకులా నా అభిమానాన్ని కూనీ చేసేస్తోంది.

'భయమేస్తోందా, చెప్పు....'

'నాకా....ఎందుకు భయం?' నాగొంతులోంచి వచ్చాయి మాటలు, బొంగురుగా.

'సరే, ఈవినింగ్ సెక్షన్‌లో మొదటిక్లాస్ కాగానే కార్యక్రమం పూర్తిచెయ్యాలి, ఏమంటావ్?'

'కాదనను.' ఆగి, చెప్పాను.

రత్నకుమార్ అన్నట్టుగానే ఈవినింగ్ సెక్షన్‌లో మొదటిక్లాస్ కాగానే, ధైర్యాన్ని కూడదీసుకొని, తొందరపాటుతో పందెం కాసినందుకు నన్ను నేనే తిట్టుకుంటూ, వెళ్ళి, పూదియప్రక్కన కూచున్నాను.

బిక్క అయిపోయింది పూదియ నాచర్యకు. కళ్ళు సాగదీసుకొని, నావంకచూస్తూ వుండిపోయింది.

చప్పట్లతో క్లాసంతా గోల అయిపోతోంది.

తేరుకున్నాను....పూదియ ప్రక్కనించి లేచి, రత్నకుమార్ ముందుకు వచ్చాను, తూలుతూ.

'అభినందనలు.' చెయ్యి చాచాడు రత్నకుమార్. నేనా చెయ్యి నందుకున్నాను.

క్లాసులో వాళ్ళంతా నాచుట్టూ చేరారు,

ఈలలతో, చప్పట్లతో, విచిత్ర కంఠధ్వనులతో క్లాస్ రూం చిందర వందరయి పోతూంటే, పూదియ కన్నీళ్ళతో వరండాలోకి పరుగులు తీసింది.

అందరూ ఆమెవెంటపడ్డారు హేళనచేస్తూ.

నేనూ ఆగుంపులోనే చిక్కుకున్నాను.

అంతలోనే ప్రిన్స్‌పాల్ అటు రావడంతో చెల్లాచెదురుగా మేం విడిపోయాం!—

ఆరోజు సాయంకాలం—

క్యాంటీన్‌లో—

రత్నకుమార్—నాకు, ఇద్దరు సాక్షులకు 'టీ' ఇప్పించారు.

మేం 'టీ' చప్పరిస్తున్నాం.

'మొత్తానికి హీరోని అనిపించుకున్నావోయ్.'

అటు చూశాను.

మా స్టూడెంట్స్ యూనియన్ సెక్రటరీ!

చిన్నగా నవ్వేశాను.

'అది అందంలోనే ఫస్ట్ అన్నమాట. నాలెడ్జిలో కాదు సుమా! అలాగే అయితే అది ప్రిన్స్‌పాల్‌కుచెప్పి, ఇతనికి ఈపాటికి మూడుచెఱువుల నీళ్ళు పట్టించేది ..' అంటూ గిరి వచ్చాడు.

గిరి మా గేమ్స్ సెక్రటరీ!

అతనిమాటలకు నామనసు చురుక్కుమంది.

'దానికి నాలెడ్జి లేకపోతే, మిగిలిన లేడీస్ ఏం అయ్యారట, క్లాస్‌లో....' ఒకడు అనుమానం వ్యక్తం చేశాడు,

'అది వంటరిది! వీళ్ళక్లాస్‌కు అదొక్కతే లేడీ.'

'అలా చెప్పు. అందుకే ఆమెకు ధైర్యం చాలలేకపోయింది....'

'అవును. అందుకే వీడు బ్రతికిపోయాడు. లేకపోతే ఈపాటికి వీడిచెంప దిబ్బరొట్టె అయ్యేది చెప్పుదెబ్బతో...'

గొల్లున నవ్వులు....

నామనసు భారమైపోతోంది - అవమానంతో, అభిమానంతో....

లేచి, అక్కడినించి బయటపడ్డాను.

—పై సంఘటన జరిగి రెండ్రోజులైంది. కానీ, పూదియ క్లాసులకు రావడంలేదు! కారణం శూన్యం, ఏమీ అర్థం కావడం లేదు.

అంతా రకరకాలుగా అనుకుంటున్నారు,

'ఆమె ఆత్మహత్య చేసుకుందేమో!' అని చాలామంది తమతమ ఆలోచనలను బయట పడేశారు.

నాకు వొంటిమీద కారం పూస్తున్నట్టు అవుతోంది, స్టూడెంట్స్ మాటలు వింటూంటే.

ఇంతటికీ కారణం నేనే....నావల్లనే ఈ రభసంతా.... ఈ పుకార్లు అన్నీ.

అరె! పూదియ తొందరపాటు పనేదీ చెయ్యలేదు కదా?

'గాడ్! రక్షించు....నన్ను అర్థం చేసుకో....నన్ను క్షమించు....'

ఆరోజు సాయంకాలం - నిశ్చయంతో పూదియ ఇంటికెళ్ళాను.

ఇంటిముందు ఓ ముసలాయన కూచునివున్నారు ఈజీ చైర్‌లో.

అతనిని అడిగాను : 'పూదియ లేదండీ?' అని.

'ఎవరుబాబూ, నువ్వు?!' ముసలాయన కళ్ళద్దాల్లోంచి నన్ను పరిశీలనగా చూస్తూ అడిగారు.

'నేను....నే నామె క్లాస్‌మేట్‌ని.' చెప్పాను, జంకుతూ.

'అలాగా....రా, బాబూ! కూచో,' అంటూ కుర్చీ చూపించారు.





BAJAJ KNITTERS, INDIA.

మా ప్రత్యేక తయారింపులు!!

* డి. ఆర్. ఫైన్
* మూసీర్
* బజాజ్ ఫైన్
* ఐలెట్
* కూల్ టెక్స్
* కాపిటల్
* సంగమ్ ఇంటర్‌లాక్
* ఓపిన్
* టిప్‌టాప్
* కింగ్ కాంగ్
* కైరాజ్
* రాకెట్

ఇవికాక ౯ జెట్టీలు ౯ లండన్ ౯ స్మిట్రా ౯ బాబి అన్నిరకాల కలర్ షర్టులు మరియు ఫాన్సీరకాలు అన్ని ప్రముఖ బట్టల షాపులోనూ దొరుకును.

**BAJAJ KNITTERS - Lakshminagar - Tirupur - 638 602.**

నే నందులో కూచున్నాను,

పూదియ ఇంట్లో, కాలేజీలో జరిగినసంగతులు చెప్పదా? చెప్పకపోవచ్చు. అందుకే ఈ ముసలాయనలో ఎలాంటి అలజడి రాలేదు, నేనామె క్లాస్‌మేట్‌నని చెప్పగానే !

'పూదియ కాలేజీకి ఎందుకు రావడంలేదో కనుక్కో-మని మీ లెక్చరర్ పంపించారా, బాబూ ? !' అడిగారు ముసలాయన.

నే నేం చెప్పాలో అర్థంకాక, ఆలోచిస్తూంటే అతనే-

'నేను పూదియ తాతను, బాబూ ! నా కూతురు బిడ్డ అది. తన కన్నవారు, ఆమె చిన్నప్పుడే, ఓ కారుప్రమాదంలో చనిపోయారు. అప్పటినించి ఆమె నావద్ద పెరుగుతోంది. అక్కడక్కడ ప్రయివేట్లు చెప్పుతూ, నాతోపాటు, పూదియనుకూడా పెంచుకుంటూ వస్తున్నాను. అన్నిఆశలూ దానిమీదే పెట్టుకున్నాను. కాని, అది ఎందుకో మొన్నటినించి 'మరి కాలేజీకి వెళ్ళను....మీరు కష్టపడుతూవుంటే నేను చూడలేను....నేను ప్రయివేట్లు చెప్తా' అంటూ ....చెప్పుతూ సడన్‌గా ఆగిపోయారు.

కారణం - పూదియ అక్కడకు వచ్చింది. ఆమె చేతిలో నిండు నీళ్ళకుండ వుంది. బహుశా, ఆమె వీధికొళాయి వద్దకు వెళ్ళి వచ్చినట్టుంది.

పూదియ నన్నుచూసి ఆగింది.

వెంటనే ముసలాయన వంకచూసి, 'తాతా ! ఇతనెందుకు వచ్చారు ? ! ... వెళ్ళిపోమను.' విసురుగా అంది. అంతలోనే గబగబా ఇంట్లోకి నడిచింది.

'ఏమిటో, బాబూ ! ఎందుకింత సడన్ గా మారిపోయిందో పూదియ! నాకేం అర్థం కావడంలేదు. బహుశా, ఆమె ప్రవర్తనబట్టి ఆలోచిస్తూంటే, కాలేజీలో ఏ గొడవైనా జరిగిందేమో అనిపిస్తోంది. అదే ఆడిగాను. ఉహుఁ. ఏమీ చెప్పడంలేదు.' ఆగారు అతను.

నాగుండె చల్లబడుతోంది.

నా తొందరపాటు ఇంతదారుణంగా మారుతోందని నేననుకోలేదు.

'చూడు, బాబూ! కాలేజీలో ఏదైనా గొడవ జరిగిందా?' అడిగా రతను.

పులిక్కిపడింది నామనసు ...ఏం చెప్పాలి? ! .... అంతలోనే—

'అలాంటిదేమీ జరిగివుండకపోవచ్చు. అలాగే అయితే, పూదియ నాతో చెప్తోంది. నాదగ్గర ఇంతవరకూ ఏమీ దాచలేదది....' అని, ముసలాయన ఎటో చూస్తూ వుండిపోయారు, మౌనంగా.

తొందరగా అతన్ని నే నడిగాను, కొన్ని క్షణాలాగి !


'మీరు అనుమతి ఇస్తే, పూదియతో కాస్త మాట్లాడతాను.'

కొంచెంసేపు ఆగి—'సరే, బాబూ ! వెళ్ళు. నువ్వైనా దాన్ని మార్చగలిగితే సంతోషిస్తాను.' ఆయన అన్నారు.

నేను ఇంట్లోకి వెళ్ళాను.

పెరట్లో కూచునివుంది పూదియ.

ఆమె ముందుకు వెళ్లాను.



***

సురేష్ ప్రొడక్షన్స్‌వారి

**"సంఘర్షణ"**

చిత్రంలో

నళిని, చిరంజీవి,

రావు గోపాలరావు

***




జుపిటర్ వారి అత్యుత్తమమైన తయారింపులు!

• జిపిటర్ ఫైన్ • వెస్టన్ • షోర్
• కూల్ టెక్స్ • విజయ్ • కాస్మో

మీరు బనియన్లు కొనే ముందు "జుపిటర్" మార్కు వున్నదా అని చూచి కొనండి.

హైదరాబాదు - సికిందరాబాదు మినహా అన్ని చోట్లలో ఏజెంట్లు కావలెను.

తయారించువారు

Grams : JUPITER Phone: 20670

**Jupiter Knitting Company**
Lakshminagar Main Road,
TIRUPUR - 638 602.


ఆమె రెండుకాళ్ళల్లో తలనుంచుకొని, సన్నగా ఏడుస్తోంది,

నామనసు బరువెక్కిపోతోంది.

నెమ్మదిగా పిలిచాను.

తలెత్తింది పూదియ అంతలోనే విసురుగా లేచి, నించుంది.

'ఎందుకు....ఎందుకు వచ్చినట్టుగా ?!' అడిగింది. ఆమె గొంతు బొంగురుగావుంది, ఆమెకళ్ళు ఉబ్బివున్నాయి.

'కాస్త మాట్లాడిపోదామని' చెప్పాను, మెల్లగా.

'ఏం మాట్లాడాలి?.... ఎందుకు మాట్లాడాలి!....'

'ప్లీజ్, పూదియా! మీరు కాస్త శాంతంగా నే చెప్పింది వినండి,' నెమ్మదిగా రిక్వెస్ట్ చేశాను.

ఆమె ఏమీ మాట్లాడలేదు.

'చూడండి! నేను చేసినపని చాలా తప్పు అయినదే, కాదనను. నన్ను క్షమించండి. పంతంకుపోయి, పందెం వరకువెళ్ళి, నేను పశువులా ప్రవర్తించాను....సిగ్గుపడుతున్నాను.... మరోసారి కోరుకుంటున్నాను. నన్ను క్షమించండి, ప్లీజ్.'

మళ్ళీ రుసరుసలాడడం మొదలుపెట్టింది పూదియ. నేను మళ్ళీ రిక్వెస్ట్ చేశాను. ఆమె మూగగా వూరుకుంది.

"మీరు చాలా అభిమానం పడే మనిషిగా గుర్తించ

## — ఆరాటం - పోరాటం —

***

పసిబిడ్డకు పాలకొరకు ఆరాటం
పెద్దవారికి తిండికొరకు పోరాటం
నిరుద్యోగికి ఉద్యోగంకొరకు ఆరాటం!!
ఉద్యోగికి క్రొత్త హక్కుకొరకు పోరాటం
బీదవానికి 'నోటు' కొరకు ఆరాటం
పెద్దమనిషికి ఓటుకొరకు పోరాటం!!
కళాపిపాసికి మంచి కళకొరకు ఆరాటం
కళాకారునికి గుర్తింపుకొరకు పోరాటం!!
ప్రతిమనిషికి 'ఆరాటం' మానవసహజం అయితే
మరి 'పోరాటం' సమస్యల పర్యవసారం!!
అందుకే 'ఆరాటం' మానవ దృక్పథాన్ని పెంచితే
'పోరాటం' మానవత్వాన్ని నశింప జేస్తుంది.

—"కె. సాగరి"

గలిగాను నేను. మీరు మీ తాతగారితో కూడా ఆ విషయం చెప్పలేదంటే....''

''.........''

''చూడండీ! స్టూడెంట్స్ అంతా రకరకాలుగా వూహించుకుంటూ నోటికొచ్చినట్టు వాగుతున్నారు. మీరు కాలేజీకి రాకపోవడంతో. మీరు మరోలా అనుకోకండి. మీరు అప్పటి విషయాన్ని సిల్లీగా తీసుకొని, కేర్‌లెస్‌గా మూవ్ అయితే, వాళ్ళ నోళ్లు సడన్‌గా మూతపడతాయన్న నమ్మకం నాకుంది. మీరు ఆలోచించండి. అభిమానాన్ని దగ్గరకు తీసుకోకండి. ఈసమయాల్లో మొండికి విలువ ఇవ్వండి ...మిమ్మల్ని నమ్ముకున్న మీతాతగారిని సంతోష పర్చండి. ఆలోచించండి ...'

కస్సుమని ఏదో అనబోయింది పూదియ. కాని, అప్పుడే తన తాతగారు అక్కడకు రావడంతో తన ప్రయత్నాన్ని విరమించుకుంది.

'చూడండీ! మీరు మరోసారి ఆలోచించండి, ప్లీజ్, వస్తా.' అంటూ, ముసలాయనతోకూడా చెప్పేసి, బయటికి నడిచాడు.

కథాంజలి
[చక్కని కథల మాస పత్రిక]
స్థాపితం. 1938
విడి ప్రతి ... 50 పైసలు
సంవత్సర చందా ... రూ. 12-00
(రెండు ప్రత్యేక సంచికలతో సహా)
నేడే చందాదారులుగా చేరండి.
అన్ని హిగ్గిన్ బాథమ్స బుక్ స్టాల్సులో దొరుకును.
* కథాంజలి *
నెం. 10, మురుగేశ మొదలి వీధి,
మదరాసు - 600 079.

Phone : 22465
మా తయారింపులు :—
, డాక్టర్, , ఏర్‌కూల్
, చోల్డ్‌విన్ , లైఫ్
, టిఫ్‌టాప్ , ఐలెట్
Regd No. 306 682
TURKEY KNITTERS
Lakshiminagar Tirupur - 638 602.

ఆమర్నాడు, పూదియ కాలేజీకి రావడంతో, నేనాశ్చర్య పడ్డానన్నమాట నిజమే; కాని, ఎంతగానో సంతోషించాను కూడా.

స్టూడేంట్స్‌మాత్రం నోళ్ళు నొక్కుకున్నారు. యాంత్రికంగా మూవ్ అయ్యారు.

పదిరోజులవరకు పూదియరాక అందరికీ కొత్తగా అనిపించింది. తర్వాత అంతా మామూలుగా మారిపోయింది.

ఆరోజు-నన్ను బాగా ఆశ్చర్యపరిచినవిషయం ఎదు ఎదురైంది.

ఫిజిక్స్ క్లాస్ అయిపోగానే లెక్చరర్ వెళ్ళిపోయారు. వెంటనే పూదియ నావద్దకు వచ్చింది వచ్చి,—

'మీతో మాతాతగారు ఏదో మాట్లాడాలట. ఓసారి వీలు చూసుకొని రమ్మనమన్నారు' అని చెప్పింది.

యాంత్రికంగా నేను తలూపాను, 'సరే' నన్నట్టు!

పూదియ తనసీటులోకి వెళ్ళిపోయింది.

ఈసంఘటన మా క్లాస్‌మేట్స్‌మీద ఎలా దెబ్బతీసిందో కాని, వాళ్ళుమాత్రం కళ్ళు లాగదీసుకొని నావంక, పూదియ వంక మార్చి, మార్చి చూశారు, మూగగా—

ఆసాయంత్రం పూదియ ఇంటికి వెళ్ళాను.

(సశేషం)